# హ్యాండ్‌లూమ్ మార్క్

Handloom

# సహజ నాణ్యతకు హామీ

అభివృద్ధి కమిషనర్ కార్యాలయం (చేనేత)
టెక్స్‌టైల్స్ మంత్రాలయం, భారత ప్రభుత్వం

# హ్యాండ్‌లూమ్ మార్క్ (చేనేత ముద్ర) పథకం

## నేపథ్యం

భారతదేశపు అత్యున్నత సాంస్కృతిక వారసత్వానికి కాల పరిమితులకు అతీతంగా, సూచికగా చేనేత వస్త్రం గణనీయమైన ప్రగతిని సాధించింది. ఒక ఆర్థిక కార్యకలాపంగా దేశంలో ఎక్కువ మందికి జీవనోపాధి కల్పిస్తున్న రంగంగా వ్యవసాయం తరువాత చేనేత రంగం రెండవ స్థానంలో నిలుస్తున్నది. చేనేత పరిశ్రమ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 65 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నదని, దేశవ్యాప్తంగా దాదాపు 35 లక్షల చేనేత మగ్గాలు ఉన్నాయని అంచనా. 2005 -06 ఆర్థిక సంవత్సరంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి ఇంచుమించు 61,880 లక్షల చ.మీ ఉంటుందని అంచనా. ఇదే ఆర్థిక సంవత్సరంలో దేశంలో చేనేత, మిల్లు, మర మగ్గాల ద్వారా ఉత్పత్తి అయిన మొత్తం వస్త్రోత్పత్తిలో చేనేత రంగం వస్త్రోత్పత్తి దాదాపు 16 శాతం ఉంటుందని అంచనా.

జనాభా పెరుగుదల, ఆర్థిక పురోగతి కారణంగా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ పరిమాణం విస్తరించవచ్చుని, వస్త్రాల తలసరి వినియోగం పెరగవచ్చునని ఒక అంచనా. వస్త్రాలను లఘు పరిమాణంలో వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడంలో, సరికొత్త ప్రక్రియలను స్వాగతించడంలో, కొత్త డిజైన్ల వైపు మళ్ళడంలో, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల్ని అందించడంలో, అద్వితీయమైన డిజైన్లు సృష్టించడంలో మర మగ్గాలు మరియు మిల్లు పరిశ్రమల కంటే చేనేత రంగం మంచి ముందంజలో ఉంది.

చేనేత రంగం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటోంది. చేనేత మగ్గాలపై ప్రధానంగా ప్రత్తినూలు ఆధారంగానే నేతపని కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్తులో దారపు పోగుల వినియోగ విధానం నూలు మరియు ఇతర ఫైబర్ దారాలను సమాన స్థాయిలో వినియోగించు కుంటుందని భావిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో చేనేత రంగానికి చెందిన ఉత్పత్తులు అతి తక్కువ వ్యయానికే మిల్లు యంత్రాలపై యథాతథంగా తయారుచేయబడుతున్నాయి. ప్రభుత్వం ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం వస్త్ర పరిశ్రమ ఆరోగ్యకరమైన రీతిలో సమన్వయంతో సమగ్రంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన పరిస్థితుల్ని కల్పించడం కోసం కృషి చేస్తున్నది. అదే సమయంలో మిల్లులు, మర మగ్గాలు తాకిడి నుంచి చేనేత రంగాన్ని పరిరక్షించడం కోసం చేనేతలోని పలు అంశాలను తగిన విధంగా నిర్వచించి, వర్ణణాత్మకంగా విశదీకరించింది.

## హ్యాండ్‌లూమ్ మార్క్ (చేనేత ముద్ర)

నేత పనివారి సంక్షేమానికి, వారి ప్రయోజనాలను కాపాడటానికి భారత ప్రభుత్వ చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం పలు అభివృద్ధి పథకాలను, కార్యక్రమాలను అమలుపరుస్తున్నది. చేనేత ఉత్పత్తుల ఏకీకృత గుర్తింపు కోసం 'హ్యాండ్‌లూమ్ మార్క్' (చేనేత ముద్ర) ని ప్రవేశపెట్టాలని ఈ కార్యాలయం ప్రతిపాదించింది. చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించడానికి మాత్రమే కాకుండా, వినియోగదారుడు తాను కొన్న ఉత్పత్తులు చేతితో నేసినవేనని నిర్ధారించుకోవడానికి కూడా ఈ మార్క్ ఉపయోగపడుతుంది. అంతే కాకుండా ఇది ఉత్పత్తి లేదా ఉత్పత్తిదారుని నాణ్యతను స్పష్టంగా గుర్తించడానికి తోడ్పడుతుంది. ఈ విధంగా 'హ్యాండ్‌లూమ్ మార్క్' (చేనేత ముద్ర), చేనేత ఉత్పత్తిని స్పష్టంగా నిర్వచించడంలో, పోటీ ఉత్పత్తిదారుల నుంచి సాటి ఉత్పత్తులలో తన విశిష్టతను చాటడంలో వినియోగదారులను అనుసంధానించడంలో ఒక శక్తివంతమైన, సృజనాత్మక పనితీరుకు గుర్తుగా ఉండిపోతుంది.

చేనేత ముద్రను రూపొందించే బాధ్యత అహ్మదాబాదులోని 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్' కు అప్పగించబడింది. చేనేతలో స్వాభావికంగా ఉండే పడుగు, పేకల అల్లిక నుంచి ఈ ముద్రను రూపొందించడం జరిగింది. చేనేత రంగంలో కృషి చేస్తున్న అనేక సంస్థలు వాటి సంయుక్త, సమీకృత పరిజ్ఞానాన్ని పంచడాన్ని, నేతకారులు నేత ద్వారా తమ నైపుణ్యాలను అందిచడాన్ని ఈ దారపు పోగులు సూచిస్తాయి. వీరిరువురి మధ్య జరిగే సంప్రదింపులు సన్నిహిత అనుసంధానానికి దారితీస్తాయి. ఈ అల్లికలో పడుగు పేక పొడవు, వెడల్పు, ఎత్తు అనే మూడు పరిమాణాలు గల సమఘన ఆకారాన్ని (త్రీ డైమెన్షనల్ క్యూబ్) ఏర్పడడానికి వంచిన తీరుని గమనించవచ్చు.

ఈ మార్క్ రెండు రూపాలలో ఉంటుంది. ఒకటి దేశీయ వినియోగానికి, రెండవది అంతర్జాతీయ మార్కెటింగ్ వినియోగానికి. దేశీయ వినియోగానికి ముద్ర క్రింద 'Handloom' (చేనేత) అని రాసి ఉంటుంది. అంతర్జాతీయ మార్కెటింగ్ వినియోగం కోసం రూపొందించిన ముద్ర క్రింద 'hand woven IN INDIA' (భారత్ లో చేతితో నేయబడింది) అని వ్రాసి ఉంటుంది.

## పథకానికి తోడ్పాటునిస్తున్న విధానాలు

2004–09 విదేశీ వాణిజ్య విధానానికి 7 ఏప్రిల్ 2006న ప్రకటించిన వార్షిక అనుబంధంలో క్రింది అంశాన్ని పేర్కొన్నారు. ఈ పథకం ప్రకారం గుర్తింపబడిన ఉత్పత్తులపై ఎగుమతి టర్నోవర్‌లో 50 శాతం FOB విలువలో 2.5 శాతం రేటున దిగుమతిపై సుంకాలకు రాయితీ ఇవ్వబడును. హెచ్చించిన విలువగల మత్స్య మరియు తోలు ఉత్పత్తులు, స్టేషనరీ వస్తువులు, టపాకాయలు, ఆట వస్తువులు, హస్తకళ ఉత్పత్తులు మరియు **చేనేత ముద్ర గల ఉత్పత్తులకు** ఈ రాయితీ లభించును.

## చేనేత ముద్ర వివరణ

- ట్రేడ్‌మార్క్ చట్టం, 1999 క్రింద ట్రేడ్‌మార్క్ దృవీరకణ కొరకు రిజిస్ట్రేషన్ చేయబడింది.
- సులభ గుర్తింపు, వర్గీకరణ కోసం ప్రతి లేబుల్ మీద ఒక కోడ్ ఉంటుంది.

ఉదా: దేశీయంగా జరిపే అమ్మకాల కోసం వస్త్రాలపై DF(Domestic Fabric) మరియు తయారీ (కుట్టిన) వస్త్రాలపై DM (Domestic Made-Ups & Garments). అని వ్రాసి దాని తర్వాత ఒక కోడ్ సంఖ్యను ముద్రిస్తారు. ఎగుమతి వస్త్రాల కోసం EF (Export Fabric) మరియు తయారీ వస్త్రాల ఎగుమతి కోసం EM (Export Made-Ups & Garments) అని వ్రాసి దాని తర్వాత ఒక కోడ్ సంఖ్యను ముద్రిస్తారు.

## లేబుల్‌ని అమర్చే విధానం

- చేతితో నేసిన వస్త్రం ద్వారా తయారైన ప్రతి ఉత్పత్తిపైన ఒక లేబుల్‌ని అంటిస్తారు. ఉత్పత్తిదారుడు ఈ లేబుల్‌ని టాగ్ గన్ ద్వారానైనా లేదా కుట్టు ద్వారా నైనా అంటించే సౌలభ్యం ఉంది.
- చేనేత వస్త్రమైతే ఆ వస్త్రం మడతలోని (తాన్) లోపలి చివరన లేబుల్ అంటిస్తారు.
- వినియోగదారుడికి రిటేల్ ద్వారా వస్త్రాల అమ్మకం జరిగినప్పుడు రిటేల్ వర్తకులు ఆ వస్త్రం నుంచి కత్తిరించే అన్ని ముక్కలపై (కట్ పీసెస్) లేబుల్ అంటిస్తారు.

## పరిధి

- అన్ని చేనేత వస్త్రాలు మరియు వాటి నుంచి తయారైన ఉత్పత్తులు ఈ పథకం పరిధిలోకి వస్తాయి.
- దేశవ్యాప్తంగా ఈ చేనేత ముద్ర పథకం అమలులో ఉంటుంది. వ్యక్తిగత నేతకారులు, మాస్టర్ నేతకారులు, ప్రాథమిక మరియు ఉన్నతస్థాయి చేనేత సహకార సంఘాలు, చేనేత అభివృద్ధి కార్పొరేషన్లు, రిటేలర్లు, ఎగుమతిదారులు మరియు 'ఇతరులు' – స్వయం సహాయక బృందాలు (ఎస్.హెచ్.జి), కన్సర్టియ, ఉత్పత్తిదారుల కంపెనీలు, సంయుక్త బాధ్యత బృందాలు (జె.ఎల్.జి), చేనేత కార్మిక బృందాలు (హెచ్.డబ్ల్యు.జి) మరియు సమీకృత చేనేత అభివృద్ధి పథకం (ఐ.హెచ్.డి.ఎస్.) క్రింద గుర్తింపు పొందినవారు లేక అభివృద్ధి కమిషనర్ కార్యాలయం (చేనేత) ఆఫీసువారి వేరే పథకాలలో అనుమతి కలిగి లబ్ది పొందుటకు అర్హత గల సంస్థలు. ఈపథకంలో పాల్గొని ఇందులోని ప్రయోజనాలు పొందడానికి హక్కు కలిగి ఉంటారు.

## లక్ష్యాలు

- దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంపొందించడం.
- ఉత్పత్తి అసలైనదేనని, శుద్ధమైనదని వినియెగదారులకు హామీ కల్పించడం.
- చేనేతకారులకు అంతర్జాతీయ మార్కెటింగ్‌లో సంబంధాలు పెంపొందించడం.
- చేనేత ఉత్పత్తుల సరఫరా సంబంధాలను దృఢతరం చేయడం.
- దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో చేనేత ఉత్పత్తుల ధరల వాస్తవీకరణను మెరుగుపర్చడం.
- చేనేత కార్మిక వర్గాల సంపాదనను వృద్ధి చేయడం.
- చేనేతకారులకు వారి పనిలో ఎలాంటి ఆటంకం లేకుండా ఏడాది పొడవునా నిరంతరంగా పని కొనసాగించుకోవడానికి సహకరించడం.
- భారత ప్రభుత్వం అమలుపర్చే పథకాల ద్వారా చేయూత పొందడానికి, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు చేనేత పంపిణీలు, నేతకారుల సమాచారం ఆధారంగా డేటాబేస్‌ని అభివృద్ధి పరచడం.

## పథకం అమలు

దేశవ్యాప్తంగా చేనేత ముద్ర కార్యక్రమాన్ని అమలు పర్చుడానికి అమలు ఏజెన్సీగా 'టెక్స్‌టైల్స్ కమిటీ' (వస్త్ర సమితి) నియమితమైంది.

## చేనేత ముద్ర పొందే విధానం

- టెక్స్‌టైల్స్ కమిటి ప్రాంతీయ కార్యాలయం మరియు వెబ్‌సైట్ : http://textilescommittee.gov.in నుండి దరఖాస్తు ఫారాలను ఉచితముగా పొందవచ్చు.
- ఈ పథకం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు వ్యక్తిగత చేనేతకారులు, మాస్టర్ నేతకారులు, ప్రాథమిక మరియు ఉన్నతస్థాయి చేనేత సహకార సంఘాలు, చేనేత అభివృద్ధి కార్పొరేషన్లు, రిటేలర్లు, ఎగుమతిదారులు మరియు 'ఇతరులు' – స్వయం సహాయక బృందాలు (ఎస్.హెచ్.జి), కన్సర్టియ, ఉత్పత్తిదారుల కంపెనీలు, సంయుక్త బాధ్యత బృందాలు (జె.ఎల్.జి), చేనేత కార్మిక బృందాలు (హెచ్.డబ్ల్యు.జి) మరియు సమీకృత చేనేత అభివృద్ధి పథకం (ఐ.హెచ్.డి.ఎస్.) క్రింద గుర్తింపు పొందినవారు లేక అభివృద్ధి కమిషనర్ కార్యాలయం (చేనేత) ఆఫీసువారి వేరే పథకాలలో అనుమతి కలిగి లబ్ది పొందుటకు అర్హత గల సంస్థలు. పని ప్రదేశం వద్దనే పరిశీలన జరిపిన తర్వాత దరఖాస్తు ఫారాలను నమోదు చేసుకుంటారు.
- అసలైన చేనేతకారులు, మాస్టర్ చేనేతకారులు, సొసైటీలు, రిటేలర్లు, ఎగుమతిదారులు మరియు ఇతరులు నిర్ణీత రుసుము చెల్లించి, వారి పేర్లు నమోదు చేసుకున్న తర్వాత, ఒప్పందం పై సంతకాలు చేస్తారు.
- లేబుళ్ళను వార్షిక ఉత్పత్తి మరియు అమ్మకాల అంచనా ఆధారంగా త్రైమాసిక పద్ధతిలో సరఫరా చేస్తారు.

### రుసుము

| క్రమ సంఖ్య | సభ్యుల వివరాలు | రిజిస్ట్రేషన్ రుసుము |
|---|---|---|
| 1. | వ్యక్తిగత చేనేత కారులు | రూ. 25/- |
| 2. | మాస్టర్ చేనేతకారులు | రూ. 500/- |
| 3. | ప్రాథమిక చేనేత సహకార సంఘాలు | రూ. 2,000/- |
| 4. | ఉన్నత చేనేత సహకార సంఘాలు మరియు చేనేత అభివృద్ధి కార్పొరేషన్ | రూ. 5,000/- |
| 5. | ట్రేడర్లు, రిటేలర్లు (దేశీయ మార్కెట్) | రూ. 5,000/- |
| 6. | ఉత్పత్తి ఎగుమతిదారులు (ఎగుమతి మార్కెట్) | రూ. 10,000/- |
| 7. | వాణిజ్య ఎగుమతిదారులు (ఎగుమతి మార్కెట్) | రూ. 10,000/- |
| 8. | 'ఇతరులు' – స్వయం సహాయక బృందాలు (ఎస్.హెచ్.జి), కన్సర్టియ, ఉత్పత్తిదారుల కంపెనీలు, సంయుక్త బాధ్యత బృందాలు (జె.ఎల్.జి), చేనేత కార్మిక బృందాలు (హెచ్.డబ్ల్యు.జి) మరియు సమీకృత చేనేత అభివృద్ధి పథకం (ఐ.హెచ్.డి.ఎస్.) క్రింద గుర్తింపు పొందినవారు లేక అభివృద్ధి కమిషనర్ కార్యాలయం (చేనేత) ఆఫీసువారి వేరే పథకాలలో అనుమతి కలిగి లబ్ది పొందుటకు అర్హత గల సంస్థలు. ఈపథకంలో పాల్గొని ఇందులోని ప్రయోజనాలు పొందడానికి హక్కు కలిగి ఉంటారు. | రూ. 500/- |

## లేబుల్ ధర

చేనేత ముద్ర లేబుళ్ళని పాలిస్టర్ టఫ్టెటా వస్త్రంతో తయారుచేస్తారు. 'OEKOTEX100' ప్రమాణాలను అనుసరిస్తూ విధిగా ధృవీకరణ పొందిన సంస్థల నుంచి మాత్రమే ఈ లేబుళ్ళను సేకరిస్తారు. పర్యావరణ పరిరక్షణ (Eco Friendly) జాగరూకతను దృష్టిలో ఉంచుకొని, అంతర్జాతీయ కొనుగోలుదార్ల సహృద్భావంతో కూడిన అవసరాలకు అనుగుణంగా ఈ నిబంధన పాటించబడుతుంది. ఒక్కో లేబుల్ ధర రూ. 0.60 పై. నమోదిత సభ్యులు (యూజర్లు) తమ ఉత్పత్తి/అమ్మకాల సామర్థ్యం అంచనాల మేరకు లేబుళ్ళను కొనుగోలు చేయడానికి అర్హత కలిగివుంటారు.

## తనిఖీ ప్రమాణాలు

• అధికారుల బృందం ఒక నియమిత కాలక్రమంతో నిఘా తనిఖీలు చేపడుతుంది.

• మార్కెట్‌నుంచి శాంపిల్‌కొనుగోళ్ళ ద్వారా చేనేతముద్ర గల ఉత్పత్తులను అక్కడక్కడ కొన్నింటిని పరిశీలించడం.

• ఉత్పత్తిదారులు చేనేత ఉత్పత్తుల్ని వాణిజ్య ఎగుమతిదారులకు , రిటేలర్లకు సరఫరా చేసే సమయంలో కావలసిన ఇతర వాణిజ్యపరమైన దస్తావేజులతో పాటు సదరు ఉత్పత్తి చేనేత మగ్గం పై తయారైనదేనని హామీ పత్రాన్ని జతపర్చాల్సి ఉంటుంది.

• టెక్స్‌టైల్స్ కమిటి మరియు నమోదిత సభ్యులు ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత చేనేత ముద్రను దుర్వినియోగపర్చినట్లయితే సభ్యుల్ని అపరాధ శిక్షలకు గురిచేసే నియమాలను కూడా వీరి ఒప్పంద పత్రాలలో పొందుపర్చారు.

+ మొదటి నియమాన్ని అనుసరించి ప్రాథమిక దర్యాప్తు అనంతరం వారి సభ్యత్వాన్ని రద్దుచేస్తారు. తర్వాత సభ్యులకు లేబుళ్ళ సరఫరాను తక్షణం నిలిపివేస్తారు.

+ రెండవ నియమం ప్రకారం వ్యక్తులపై / వ్యవస్థలపై చర్యలు తీసుకుంటారు. ట్రేడ్‌మార్కుల చట్టం - 1999లోని చాప్టర్-12లో పొందుపర్చిన నియమాలను అనుసరించి కనీసం ఆరునెలలకు తక్కువ కాకుండా గరిష్టంగా మూడేళ్ళ కాలానికి జైలు శిక్ష ఖరారు చేయవచ్చు. దీనితోపాటు రూ. 50 వేలకు తక్కువ కాకుండా గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.

+ భవిష్యత్తులో మళ్ళీ నేరం చేసినట్లు రుజువైతే దాని తీవ్రతను బట్టి ఇంకా ఎక్కువ మొత్తంలో కూడా జరిమానా విధించే అవకాశముంది.

## వినియోగదారులపై ప్రత్యేక శ్రద్ధ

చేనేతముద్ర విశ్వసనీయతపై వినియోగదారులెవరికైనా సందేహాలున్నట్లయితే వారు తమ బిల్లు మరియు కోడ్‌నెంబర్ ప్రతితో టెక్స్‌టైల్స్ కమిటీని ఆశ్రయించవచ్చు. వాస్తవాల ఆధారంగా సభ్యులతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు మరియు ట్రేడ్‌మార్కుల చట్టం- 1999ని అనుసరించి టెక్స్‌టైల్స్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. వినియోగదారులు దీనిపై వినియోగదారుల కోర్టులను కూడా ఆశ్రయించే అవకాశముంటుంది. దీనిపై ప్రసార సాధనాలచే విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టబడతాయి.